సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

డ్రగ్స్, బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం

- ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- కాటారంలో సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

కాటారం, మార్చి 30 : బెట్టింగ్ యాప్స్, టెక్నాలాజిని దుర్వినియోగం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఆదివారం మంత్రి శ్రీధర్‌బాబు ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ప్రారంభించారు. సీసీ కెమెరాల, కమాండ్ కంట్రోల్ నిర్వహణను, పోలీస్‌స్టేషన్ ఆవరణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ సాధ్యమన్నారు. ఇసుక లారీలను నియంత్రించేందుకు, వాహనాల వేగాన్ని తగ్గించి ప్రమాదాలు అరికట్టేందుకు, పార్కింగ్ కోసం పోలీసులు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్లాలన్నారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ జూదం, ఇతర ఆన్‌లైన్ మోసాలపై పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి, ఉద్యోగాల కోసం పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. స్థానిక వ్యాపారులు, నాయకులు, వివిధ వర్గాల ప్రజల సహకారంతో సుమారు 62సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, ఎస్సై అభినవ్, సహకరించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు పంచాయతీ కార్యదర్శులు కరుణాకర్, సృజన్, వేణు, తదితరులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అంతకుముందు మంత్రికి పోలీసులు గౌరవ వందనం తెలిపి స్వాగతం పలుకగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, ఎస్సైలు అభినవ్, శ్రీనివాస్, మహేందర్, నరేశ్, సీసీ కెమెరాల నిర్వహణ కమిటీ చైర్మన్ కలికోట శ్రీనివాస్, కార్యదర్శి శేఖర్, కోశాధికారి రఫీ, కాంగ్రెస్ నేతలు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, పంతకాని సమ్మయ్య, చీమల సందీప్, శ్రీహరి, ప్రభాకర్, మహేశ్వరి, సుగుణ పాల్గొన్నారు.

రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

భూపాలపల్లి రూరల్, మార్చి 31 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌శర్మ శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగం, భక్తి, సహనం, మానవతా విలువలకు ప్రతీకగా రంజాన్ నెల నిలుస్తుందన్నారు. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలు సామాజిక సమగ్రతను పెంపొందిస్తాయని, అందరూ కలిసికట్టుగా సమాజంలో శాంతి, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. రంజాన్ పండుగను ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు.

కళాకారులకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు

కళాకారులకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్, మార్చి 30 : జిల్లాలోని కవులు, కళాకారులు తమ నైపుణ్యంతో ప్రజలను చైతన్యం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని పుష్ప గ్రాండ్‌లో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా భూపాలపల్లి శ్రీ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కవులు, కళాకారులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రముఖ హాస్యనటుడు ఆర్ఎస్ నందా, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్ : ఉగాది వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

కాటారం : పంట చేనులో కాడెద్దులతో దుక్కిదున్నుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ఘనంగా ఉగాది వేడుకలు

- ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు
- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు
- దుక్కిదున్ని సాగుబాట చేసిన మంత్రి శ్రీధర్‌బాబు
- కవిసమ్మేళ నాలతో ఆకట్టుకున్న కవులు, రచయితలు
- ఇంటింటా షడ్రుచులతో ఉగాది పచ్చడి



వెంకటాపూర్ : పంచాంగ పఠనం చేస్తున్న పురుషోత్తమాచార్యులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 30 : జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో విశ్వావసు ఉగాది పర్వదిన నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇంటి గుమ్మాలకు మామిడి ఆకుల తోరణాలు కట్టి అలంకరించారు. విశ్వబ్రాహ్మణులు తమ పనిముట్లను శుభ్రపరిచి కుంకుమ, పసుపు, గంధంతో అలంకరించి పూజలు చేశారు. రైతులు పాడి పశువులను, వ్యవసాయ యంత్రాలను శుభ్రపరిచి పాడి పంట సంవృద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. ప్రజలు ఆలయాల్లోకి వెళ్లి దైవదర్శనాలు చేసుకున్నారు. తమ జాతక పంచాంగాలను చూపించుకున్నారు. తమతమ ఇండ్లలో షడ్రుచులతో ఉగాది పచ్చడి చేసి సేవించారు. బెల్లం గోధుమ పిండితో భక్షాలు చేసి భుజించారు. మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వర ఆలయంలో ఉగాది పర్వదిన నేపథ్యంలో జయశంకర్ సారస్వత సమితి వ్యవస్థాపకుడు గడ్డం లక్ష్మయ్య ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో కవులు, రచయితలు తరలివచ్చి తమ గాత్రంతో అలరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ కళాకారులను స్వామి వారి శేషవస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రేగొండ మండలంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో పూజారి సముద్రాల సురేశ్, లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రధాన పూజారి తూపురాని బుచ్చమాచార్యుల ఆధ్వర్యంలో పంచాంగ పఠనం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో సదానందాచార్యులుతో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాటారం మండలంలోని ధన్వాడ దత్తాత్రేయస్వామి ఆలయంలో ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పూజలు చేశారు. అనంతరం ధన్వాడలోని వ్యవసాయ క్షేత్రంలో కాడెద్దులతో దుక్కిదున్ని సాగు బాట చేశారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కోటగుళ్ల లోని గోశాలలో గల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ములుగు జిల్లా కేంద్రంతోపాటు ములుగు, మల్లంపల్లి మండలాల వ్యాప్తంగా ఉగాది పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వెంకటాపురం(నూగూరు) మండలంలోని ఆలయాల్లో పంచాంగ శ్రవణం వినిపించారు. గోవిందరావుపేట మండలం చల్వాయిలోని రామలింగేశ్వరాలయం, గోవిందరావుపేటలోని హరిహర క్షేత్రాలయంలో పంచాంగ పఠనాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పస్రాలో డింగరి రాంగాచార్యులు పంచాంగ పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగపేట మండలంలోని మల్లూరు గుట్టపై శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో సాంప్రదాయ పూజలు చేశారు. అనంతరం గుట్టపై నుంచి స్వామివారిని పల్లకీలో గ్రామానికి తీసుకొచ్చి పల్లకీ సేవ నిర్వహించారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని రామాలయంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్చకులు, కమిటీ సభ్యులు శేష వస్త్రాలతో ఏఎస్పీ దంపతులను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయంతోపాటు, పాలంపేట గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి, మండల కేంద్రంలోని రామంజనేయస్వామి, నల్లగుంటలోని శ్రీసీతారామ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వాజేడు మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గణపురం : రామాలయంలో పంచాంగ శ్రవణం

మహదేవపూర్ : పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ప్రజలు

ఏటూరునాగారం : ఉగాది పచ్చడి అందిస్తున్న అర్చకులు

రైతులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మంగపేట, మార్చి 30 : జిల్లాలోని వెంకటాపురం, వాజేడు ప్రాంతాల్లో రైతులకు బాండ్ విత్తనాల పేర నకిలీ మక్కజొన్న విత్తనాలు అంటగట్టి మోసం చేసిన బహుళ జాతి విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం మాట్లాడారు. ఈ రెండు మండలాల్లో సుమారు 400మందికిపైగా రైతులు దాదాపు 2వేల ఎకరాల్లో మక్కజొన్న పంట వేస్తే నకిలీ విత్తనాలు కావడం వల్ల పంట రాలేదన్నారు. ఈ క్రమంలో అప్పులు తీర్చలేక మృతి చెందిన ఆదివాసీ రైతు కుటుంబాలకు రూ.15లక్షల చొప్పున పరిహారం అందించాలన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలపై పీడీ యాక్టు నమోదు చేసి, విత్తనాలు అమ్మిన వారి లైసన్స్‌లు రద్దు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేసి, నకిలీ వ్యాపారాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

మేడారం కేంద్రంగా అక్రమ వసూళ్లు

- ఆశ్చర్యానికి గురి చేస్తున్న ఆర్ఎంపీ ఘటన
- ప్రశ్నించిన వారే అక్రమ వసూలు చేశారు
- ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు

తాడ్వాయి, మార్చి 30 : మండలంలోని మేడారం కేంద్రంగా అక్రమ వసూళ్ల దందా కొసాగుతుంది. శనివారం మేడారంలో ఆర్ఎంపీ విషయంలో జరిగిన ఘటన ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. మహబూబాబాద్ జిల్లా ఔషధ నియంత్రణ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భట్టు మురళి మేడారానికి వచ్చాడు. అతని తల్లికి అనారోగ్య సమస్య తలెత్తగా మేడారంలో ఉన్న ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లాడు. ఎలాంటి అనుమతి లేకుండా మందులు నిల్వ చేయగా అతన్ని మురళి ప్రశ్నించాడు. కాళ్ల బేరానికి వచ్చిన ఆర్ఎంపీ మనోజ్ ఫోన్ పే ద్వారా రూ.20 వేలు మురళికి కొట్టాడు. తెల్లవారు జామున మరో ఆర్ఎంపీతోపాటు ఇద్దరు వ్యక్తులు వెళ్లి మురళిని ప్రశ్నించి డబ్బులు కొట్టిన ఆర్ఎంపీకి డబ్బులు ఇప్పించారు. ఇంత వరకు బాగానే ఉన్నా న్యాయం చేసేందుకు వెళ్లిన సదరు వ్యక్తులు మురళి నుంచి డబ్బులు డిమాండ్ చేసి వారి అకౌంట్‌కు కొట్టించుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మురళిని తాడ్వాయి మెడికల్ ఆఫీసర్ చిరంజీవి వద్దకు తీసుకెళ్లారు. సదరు మెడికల్ ఆఫీసర్ మురళికి సంబంధించిన గుర్తింపు కార్డు, పే స్లిప్‌లను సరి చూసి డ్రగ్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగిగా నిర్ధారించాడు. డబ్బుల విషయమై మురళిని ప్రశ్నించగా రాత్రి అక్రమంగా నిల్వ చేసిన మందుల విషయమై తాను ప్రశ్నించిన క్రమంలో సదరు ఆర్ఎంపీ తనను నమ్మించి రూ.20 వేలు తన బంధువుకు ఫోన్‌పే చేశాడని, తాను ఉదయమే తిరిగి అతని డబ్బులు అతనికి పోన్ పే ద్వారా చెల్లించినట్లు తెలిపాడు. అతనే డబ్బులు కొట్టి అతనే బెదిరింపులకు పాల్పడుతున్నాని చెప్పినట్లు తెలిసింది. సదరు మెడికల్ ఆఫీసర్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మురళిని ప్రశ్నించేందుకు వచ్చిన ఆర్ఎంపీ, ఇద్దరు వ్యక్తులు రూ.30వేలు డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఎందుకని మురళి ప్రశ్నించిన క్రమంలో మెడికల్ ఆఫీసర్‌తోపాటు తమకు ఇవ్వాలని, లేదంటే వేరే ఉంటుందని బెదిరించగా మురళి వచ్చిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తికి రూ.15వేలు ఫోన్‌పే చేసినట్లు తెలిసింది. మేడారం జరిగిన ఈ సంఘటన ఒకరి నుంచి ఒకరికి దావానంలా వ్యాపించడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మురళి చేసింది తప్పు అని చెప్పేందుకు వెళ్లిన వారు అతన్ని భయపెట్టించి రూ.15వేలు వసూలు చేయడంపై ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. ఈ వసూళ్ల దందా సంగతి తేల్చాలని కోరుతున్నారు. ఏది ఏమైనా న్యాయం చేసేందుకు వెళ్లిన వారు సైతం తప్పు చేయడం విమర్శలకు దారి తీస్తుంది.

రాములోరి కల్యాణానికి ఏర్పాట్లు

పందిరి ముహూర్తం చేస్తున్న అర్చకులు, కమిటీ అధ్యక్షుడు

ఏటూరునాగారం, మార్చి 30 : మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయం ఆవరణలో వచ్చే నెల 6వ తేదీన నిర్వహించే కల్యాణ మహోత్సవానికి పచ్చని పందిరి ముహూర్తంను ఆదివారం చేపట్టారు. కల్యాణం కోసం ఈసారి అత్యంత సుందరంగా అలంకరించారు. విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. రంగులు వేసి ఆలయాన్ని కల్యాణానికి ముస్తాబు చేశారు. కల్యాణం సందర్భంగా ఆలయ చరిత్రలోనే మొదటి సారి అన్నప్రసాద వితరణ చేపట్టేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. ఆదివారం నిర్వహించిన పచ్చని పందిరి కార్యక్రమంలో అర్చకులు నాగేశ్వర్‌రావుశర్మ, కమిటీ అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, సభ్యులు సంతోష్ పాల్గొన్నారు.

చిరుతపల్లిలో వైద్య శిబిరం

వెంకటాపురం(నూగూరు), మార్చి 30 : మండల పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో ఆదివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇంటింటా సర్వే చేపట్టి అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. వడదెబ్బకు గురికాకుండా ఉండటంతోపాటు సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యురాలు స్నేహారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), మార్చి 30 : మండల పరిధిలోని చిరుతపల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. రాచపల్లి గ్రామానికి చెందిన సొర్లం చక్రి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెంకటాపురం మండలకేంద్రం నుంచి వాజేడు మండలం వైపు వెళ్తున్నాడు. చిరుతపల్లి గ్రామ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో చక్రి తీవ్ర గాయాలపాలయ్యాడు. 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు భద్రాచలం ఏరియా దవాఖానకు రెఫర్ చేశారు.

రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, మార్చి 30 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ఆదివారం ఉగాది సందర్భంగా భక్తులు, పర్యాటకులతో కోలాహలంగా మారింది. వారికి అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్‌లు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్రను టూరిజం గైడ్స్ ద్వారా తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రామప్ప చెరువులో బోటింగ్ చేశారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రమేశ్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మంగపేట, మార్చి 30 : మండలంలోని రాజుపేటలో ఆదివారం సెర్ప్ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీఎం గోవిందచౌహాన్ మాట్లాడుతు సన్నరకం ధాన్యానికి రూ.2320, దొడ్డు రకంకు రూ.2300ల చొప్పున ధర కల్పించినట్లు రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం అప్పారావు, సీసీ జనార్ధన్, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

గాయపడిన బీఆర్ఎస్ నాయకులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

ప్రమాద బాధితులకు గండ్ర పరామర్శ

భూపాలపల్లి రూరల్, మార్చి 30 : ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పలువురిని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదివారం పరామర్శించారు. భూపాలపల్లి జిల్లా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూపాలపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాదాసి తిరుపతమ్మ, మహిళా నాయకురాలు బోడ పద్మ, పట్టణ నాయకులు రాంసింగ్‌లను ఆయన పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సహాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మహాముత్తారం, మార్చి 30 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పాక్షికంగా దగ్ధమైన ఘటన ఆదివారం స్తంభంపల్లిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని స్తంభంపల్లి పీకే గ్రామానికి చెందిన చంద్రగిరి సత్తెమ్మ-చిన్నయ్య ఆదివారం ఉదయం ఉగాది పండుగ సందర్భంగా ఇల్లు కడిగి కూలర్ వేశారు. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంట్లో ఉన్న బట్టలు, సామాన్లు బీరువాలో కొంత నగదుతో మొత్తం రూ.2లక్షల నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు, గ్రామస్తులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వాజేడు, మార్చి 30 : ఇసుక లారీ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామం వద్ద ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. బర్లగూడెం గ్రామానికి చెందిన తాటి శ్రీరామ్మూర్తి బైక్‌పై స్వగ్రామానికి వెళ్తున్నాడు. మార్గమధ్యలోని ప్రగళ్లపల్లి గ్రామం వద్ద వెంకటాపురం వైపు నుంచి వస్తున్న ఇసుక లారీ ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో రాంగ్ రూట్‌లో బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వస్తున్న శ్రీరామ్మూర్తి కిందపడి తలకు తీవ్ర గాయమైంది. 108సిబ్బంది గాయపడిన అతన్ని ఏటూరునాగారం వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన ఇసుక లారీ డ్రైవర్ పరారీ అయ్యాడు. వాజేడు హెడ్ కానిస్టేబుల్ ఘటనపై వివరాలు సేకరించారు. అనంతరం గాయపడిన వ్యక్తి బంధువులతోపాటు, బర్లగూడెం మాజీ సర్పంచ్ కోర్స నరసింహమూర్తితో మాట్లాడారు. ఇసుక లారీల అతివేగంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, కట్టడికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఏఐసీడబ్ల్యూఎఫ్ జాతీయ సభ్యుడిగా రాజయ్య

కంపేటి రాజయ్య

కృష్ణకాలనీ, మార్చి 30 : జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నగరంలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ 11వ జాతీయ మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యులుగా సింగరేణి భూపాలపల్లి ఏరియాకు చెందిన కంపేటి రాజయ్యను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీవత్సవ, డిడి రామానందలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం నియమక పత్రాన్ని రాజయ్యకు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృప కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్ల అమ్మకానికి ఉన్నాయి.
Cont: VRN Developers & Builders-9700101918.
NTW-000

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

పండుగ పూట విషాదం..

గణప సముద్రం చెరువు మత్తడిలో పడి యువకుడి మృతి

విజయ్ (ఫైల్)

గణపురం, మార్చి 30 : ఉగాది పండగ పూట కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపి సరదాగా స్నేహితులతో కలిసి గణపసముద్రం చెరువు చిన్న మత్తడిలో ఈత కొట్టేందుకు వచ్చి అందులో మునిగి మృతి చెందిన ఘటన గణపురంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన వెల్దండి విజయ్(26) హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉగాది పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చాడు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన విజయ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి గణపసముద్రం మత్తడి వద్దకు వచ్చారు. సరదాగా ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. అక్కడే ఉన్న తోటి స్నేహితులు విజయ్ కోసం వెతకగా అప్పటికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై రేఖ అశోక్ ఘటన స్థలానికి చేరుకొని గాంధీనగర్ యువకులతో విజయ్ మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు. విజయ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అల్లి సాయి ప్రసాద్ (ఫైల్)

వాజేడు, మార్చి 30 : హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీసుస్టేషన్ పరిధిలోని షాపూర్‌నగర్ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పైనుంచి శనివారం రాత్రి దూకి ములుగు జిల్లా వాజేడు మండలం సుందరయ్యకాలనీ గ్రామానికి చెందిన అల్లి సాయిప్రసాద్(ప్రకాశ్) (20) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల పరిధిలోని సుందరయ్యకాలనీ గ్రామానికి చెందిన అల్లి సాయి ప్రసాద్(ప్రకాశ్)(20) భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో 20రోజుల క్రితం పనిచేసుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్లాడు. విషయం తెలుసుకున్న యువకుడి తల్లి దండ్రులు అక్కడికి వెళ్లి చదువుకోవాలని మధ్యలో ఆపివేయొద్దని సూచించారు. వారితో పాటు ఇంటికి వచ్చే క్రమంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై నుంచి దూకడంతో దగ్గర్లోని ప